క్లుప్తంగా

ధనుర్మాస ప్రత్యేక పూజలు



వినుకొండ(నూజెండ్ల): ధనుర్మాసాన్ని పురస్కరించుకొని పట్టణంలోని బోసుబొమ్మ సెంటర్‌లో ఉన్న శంకర్ సత్సంగంలో 108 గంగాళాలతో శ్రీకృష్ణ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. సత్సంగం నిర్వాహకురాలు తెలగంశెట్టి పావనిదేవి ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడికి, గోదాదేవి రంగనాయకస్వామి, ఆండాళ్ తల్లిలకు పూజలు చేస్తూ పొంగళ్లు సమర్పించి భక్తిని చాటుకున్నారు. గోదాదేవి ఆండాళ్ తల్లి, వెంకటేశ్వరస్వామి, ముగ్గు రూపంలో భక్తులు వేసిన చిత్రాలు ఆకట్టుకున్నాయి. ఈ నెల 29వ తేదీన ఆండాళ్ తల్లి కల్యాణం భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అన్న రమా కోటయ్య, చీతిరాళ్ల ప్రసాద్, మేడం అశోక్, దేవకి సుకన్య, చందలూరి సుబ్బారావు పాల్గొన్నారు.

వివేకానందుని యువత స్ఫూర్తిగా తీసుకోవాలి



చిలకలూరిపేటటౌన్: వివేకానందుడిని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని జనవిజ్ఞాన వేదిక పల్నాడు జిల్లా అధ్యక్షుడు దార్ల బుజ్జిబాబు పేర్కొన్నారు. మండలంలోని మురికిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జ్ఞానేశ్వరీ అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద, ఎల్లా ప్రగడ సుబ్బారావు జయంతి కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించారు. తొలుత వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జేవీవీ జిల్లా కమిటీ సభ్యుడు ఎ.గురులింగం, సొసైటీ ఉపాధ్యక్షుడు గేరా ఏకోబు, సభ్యులు జర్రి పోతుల బుల్లిబాబు, వడ్లన చంద్రం పాల్గొన్నారు.

త్వరలో జనరిక్ మందుల దుకాణాలు

శావల్యాపురం: త్వరలో జనరిక్ మందుల దుకాణాలు (ఔషధ) ప్రారంభించనున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ నాగులపాటి చెన్నయ్య శుక్రవారం తెలిపారు. కేంద్రం అందుకు అవసరమైన కోడ్ మంజూరు చేసినట్లు చెప్పారు. మండలంలోని శావల్యాపురం, వేల్పూరు, కారుమంచి మూడు గ్రామాల్లో త్వరలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చేతుల మీదుగా దుకాణాలు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కారుమంచి సొసైటీ చైర్మన్ బొల్లా వెంకట సాంబశివరావు, సీఈవోలు జాలాది నాగప్రసాద్, వైవీ నారాయణ పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన సదస్సు

శావల్యాపురం: మండలంలోని పిచికలపాలెంలో పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎం ఓటింగ్ యంత్ర పరికరాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. డెప్యూటీ తహసీల్దారు పి.నాసరయ్య మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ యంత్ర పరికరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో వీఆర్వో యు.అమల పాల్గొన్నారు.

పల్నాడు డిస్ట్రిక్ట్ పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం

వినుకొండ(నూజెండ్ల): పల్నాడు డిస్ట్రిక్ట్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పలపాడులోని యేసయ్య సన్నిధి ప్రార్థనా మందిరంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో పల్నాడు డిస్ట్రిక్ట్ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ జిల్లా తరఫున వినుకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్‌గా రెవ. నంబుల వెంకటేశ్వర్లు (ప్రేమనిధి)ని జిల్లా వైస్ ప్రెసిడెంట్ రెవ. అమృతపూడి పాపారావు ఎన్నిక చేశారు. అనంతరం జిల్లా ప్రెసిడెంట్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా పాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ బిషప్ డాక్టర్ గంజికుంట జయప్రకాష్, జి ప్రకాశ్, గ్రంధి శ్రీనివాసులు, వర్ల రాంబాబు, పందిటి సీమోను, సీహెచ్ సాల్మన్‌రాజు, పి.సంజీవయ్య, కె.సుందరరావు, పి.గాలెయ్య, కె.జాషువా పాల్గొన్నారు.

చీరలు పంపిణీ



శావల్యాపురం: మండలంలోని గంటావారిపాలెం గ్రామంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా మహిళలకు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సారథ్యంలో శుక్రవారం చీరలు పంపిణీ చేశారు. ఎంపీపీ ఎం.సుహాసిని అనిల్‌కుమార్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ప్రజలందరు సంతోషంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి బీర్నేడి రత్నప్రభ, రాష్ట్ర కాపు యువసేన అధ్యక్షుడు కర్లా శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నేతలు టి.రాఘవేంద్రరావు, ఆర్.శ్రీనివాసరావు, ఎం.నరేష్, వి.నాగేశ్వరరావు, పి.లక్ష్మీనారాయణ, టి.రవీంద్ర పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



పల్నాడు జిల్లా పేరూరుపాడులో రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్యసిబ్బంది

శావల్యాపురం: పేదల ఆరోగ్యం ప్రభుత్వం లక్ష్యం అని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పేర్కొన్నారు. మండలంలోని వేల్పూరు గ్రామసచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష-2 శిబిరాన్ని శుక్రవారం సందర్శించారు. ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణ కోసం ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్యసేవల్ని మరింత చేరువ చేసేందుకు శ్రీకారం చుట్టిందని చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పేద ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత ఏడాది నవంబరు, డిసెంబరులో నిర్వహించిన సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిందని పేర్కొన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ చికిత్స వ్యయం పరిమితి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.25 లక్షలకు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రోగి ఆరోగ్య పరిస్థితి ఆధారంగా అవసరమైన సందర్భాల్లో కార్పొరేటు వైద్యశాలలకు రిఫర్ చేసి ఉచితంగా వైద్య సేవలు అందిస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎం.సుహాసిని అనిల్‌కుమార్, సర్పంచి బీర్నేడి రత్నప్రభ, వైఎస్సార్ సీపీ నేతలు స్వర్ణాల వెంకటరావు, ఎం.రాఘవరావు, వైద్యాధికారులు రమ్య, అలేఖ్య, కోటేశ్వరరావు నాయక్, జానీహిరా, సీహెచ్ఓ వెంకటయ్య, సూపర్‌వైజరు ఏడుకొండలు, ఉమాదేవి, ఆరోగ్య కార్యకర్తలు అమరలింగేశ్వరి, విజయమ్మ, శ్యామలత తదితరులు పాల్గొన్నారు. 310 మందికి రోగులకు ఉచితంగా వైద్య సేవలు అందించి, మందులు అందజేశారు.

ఆరోగ్య సురక్ష పేదలకు ఎంతో మేలు

బొల్లాపల్లి: మండలంలోని పేరూరుపాడు గ్రామసచివాలయ పరిధిలో ప్రాథమిక పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం శుక్రవారం నిర్వహించారు. వైద్యశిబిరంలో వెల్లటూరు పీహెచ్‌సీ వైద్యులు పి.కృష్ణానాయక్, వి.సాయితేజ, కంటి వైద్యులు ఎస్‌కే బాషా సేవలు అందించారు. ఈ శిబిరంలో 336 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.

సంకురాత్రిపాడులో..

నాదెండ్ల: సంకురాత్రిపాడు గ్రామ సచివాలయంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య క్యాంపు నిర్వహించారు. రెండో విడత జరిగిన శిబిరాన్ని ఎంపీపీ తలతోటి రాణి, జెడ్పీటీసీ సభ్యుడు మస్తాన్‌రావు ప్రారంభించారు. నాదెండ్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ జ్ఞానేశ్వరి, వైద్య నిపుణులు చంద్రశేఖర్‌రెడ్డి, అలేఖ్య పాల్గొని 405 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. వీరిలో ఒకరిని మెరుగైన వైద్యం కోసం జీజీహెచ్‌కు రిఫర్ చేశారు. అనంతరం మెడికల్ కిట్లను లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో సర్పంచి జెట్టి నాగమణి, ఎంపీడీఓ జాకీర్‌హుస్సేన్, ఎంఈఓ కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు వీరాస్వామి, జెట్టి బొల్లయ్య, గద్దె ఆంజనేయులు, యువజన విభాగం అధ్యక్షులు జోజిబాబు, జేసీఎస్ కన్వీనర్ అల్లడి రవికుమార్, ఏపీఎం సాంబశివరావు పాల్గొన్నారు.

యడవల్లిలో..

చిలకలూరిపేటటౌన్: జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా మండలంలోని యడవల్లి గ్రామంలో శుక్రవారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 285 మంది రోగులకు ఆరోగ్య సేవలు అందించారు. పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి చెందిన ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ కృష్ణ చైతన్య, జనరల్ మెడిసిన్ డాక్టర్ రేష్మ, కావూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి రాజేష్ శిబిరంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మసీదు పునఃనిర్మాణ పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు

చిలకలూరిపేట: పట్టణంలోని అడ్డరోడ్డు సెంటర్‌లోని అంజుమన్ ఏ సున్నియా మసీదు పునఃనిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన నిర్వహించారు. పూర్తి ఆర్థిక సహకారం అందిస్తానని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు ఇటీవల ప్రకటించారు. దీంతో మసీదు కమిటీ గౌరవాధ్యక్షుడు, రాష్ట్ర ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ దరియావలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. మాట ఇవ్వడమే కాకుండా, ఇచ్చిన మాటకు కట్టుబడి మసీదు పున : నిర్మాణానికి సహకరించిన మల్లెల రాజేష్‌నాయుడును మసీదు కమిటీ సభ్యులు సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఆరా సర్వే సంస్థ అధినేత ఆరా మస్తాన్, 13,16,24, 29 వార్డు కౌన్సిలర్లు షేక్ మీరాబీసుబాని, షేక్ మస్తాన్‌వలి, షేక్ కరిముల్లా, షేక్ యూసుఫ్‌అలి, మాజీ కౌన్సిలర్ సాపా సైదావలి, మసీదు కమిటీ అధ్యక్షుడు జహీరుద్దీన్, ఉపాధ్యక్షుడు మస్తాన్‌వలి, కార్యదర్శులు సైదా, బాజాని పాల్గొన్నారు.

రూ.లక్ష ఆర్థిక సాయం అందజేత

చిలకలూరిపేట: రోడ్డు ప్రమాద మృతుడి కుటుంబానికి వైఎస్సార్ సీపీ సమన్వయకర్త మల్లె రాజేష్ నాయుడు రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. పట్టణంలోని సంజీవనగర్‌కు చెందిన మద్దుమాల కోటయ్య కుమారుడు నరేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతడికి భార్య, ఆరేళ్ల బాబు, నాలుగేళ్ల పాప ఉన్నారు. చిన్న వయసులోనే నరేష్ మృతి చెందటంతో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. శుక్రవారం మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పిల్లల చదువులకు అయ్యే ఖర్చు తానే భరిస్తానని, నరేష్ భార్యకు ఉపాధి కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్దిరాల విశ్వనాథం, రాష్ట్ర ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ దరియావలి, మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు పంగులూరి వెంగళరాయుడు, బండారు జయకుమార్, మైలా రాజేష్, కొచ్చర్ల కిషోర్, చిన్నా, జాన్సన్, బండారు వీరయ్య పాల్గొన్నారు.

పోలీసు సిబ్బందికి అండగా ఉంటా

- జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి
- మృతి చెందిన హోంగార్డు కుటుంబానికి రూ.5 లక్షల చెక్కు అందజేత
- కుమారుడికి హోంగార్డుగా అవకాశం



హోంగార్డు కుమారుడికి చెక్కు అందజేస్తున్న జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

నరసరావుపేట: నిరంతరం ప్రజా రక్షణ కోసం పాటుపడే పోలీస్ సిబ్బందికి అండగా ఉంటానని పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. శావల్యాపురం పోలీస్‌స్టేషన్లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న ఎస్‌వైఆర్‌సీ బాబు గతేడాది మే నెలలో అనారోగ్య కారణాలతో మృతి చెందాడు. అతడి కుటుంబానికి ఆర్థిక చేయూత అందించేందుకు జిల్లాలో పనిచేస్తున్న తోటి హోంగార్డులు ఒకరోజు వేతనం రూ.5లక్షల ఆర్థిక సహాయం చేశారు. ఆ చెక్కును శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ హోంగార్డు కుటుంబ సభ్యులకు అందజేశారు. అదే విధంగా ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబాన్ని ఆదుకొనేందుకు వెంటనే కుటుంబంలోని అతని కుమారుడు సాయి రామకృష్ణకు హోంగార్డు ఉద్యోగం కల్పించారు. హోంగార్డు సిబ్బంది సమస్యలు, కనీస అవసరాలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకొచ్చి వాటిని పరిష్కరించేందుకు కృషిచేస్తున్న ఆర్ఐ రవికిరణ్‌ను అభినందించారు.

సీఆర్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



గణపవరం సీఆర్‌కళాశాలలో భోగి మంటలు

నాదెండ్ల: గణపవరం చుండి రంగనాయకులు డిగ్రీ కళాశాలలో శుక్రవారం సంప్రదాయబద్ధంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థులు దుస్తులు ధరించి భోగి మంటలు వేశారు. చిన్నారులకు భోగి పండ్లు పోసి, బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. పాలు పొంగించి పొంగలి చేశారు. గాలిపటాలు ఎగురవేశారు. అనంతరం విద్యార్థినులు రంగవల్లులు తీర్చిదిద్దారు. కబడ్డీ, వాలీబాల్, లెమన్ స్పూన్, కుర్చీలాట నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చుండి వేణుగోపాల్, కార్యదర్శి విజయసారథి, ఇన్‌చార్జి ప్రిన్సిపల్ సీహెచ్ చైతన్య, లైబ్రేరియన్ నిరంజన్, పీడీ నాగేంద్రబాబు, ఎన్‌సీసీ అధికారి రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రమేష్‌బాబు ఉన్నారు.

నేడు టౌన్‌హాలులో యూత్ మీటింగ్

ముఖ్యఅతిథిగా హాజరుకానున్న బైరెడ్డి సిద్ధార్థరెడ్డి

నరసరావుపేట: నియోజకవర్గ స్థాయి యూత్ మీటింగ్ శనివారం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపాయి. స్థానిక భువనచంద్ర టౌన్‌హాలులో ఉదయం 11గంటలకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే సమావేశానికి వైఎస్సార్ సీపీ యూత్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈసందర్భంగా ఉదయం 10 గంటలకు గుంటూరు రోడ్డులోని ఎమ్మెల్యే గృహం నుంచి టౌన్‌హాలు వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వివరించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సోషల్ మీడియా ప్రతినిధులు, కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, ఇన్‌చార్జిలు, నియోజకవర్గ నాయకులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

మిరప, శనగలలో సస్యరక్షణ

యడ్లపాడు: శనగ పంటలో సత్వరమే సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా ఏరువాక శాస్త్రవేత్త డాక్టర్ సీహెచ్ వరప్రసాదరావు, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ జి.రమేష్ తెలిపారు. యడ్లపాడు గ్రామ సచివాలయంలో బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినుల ఆధ్వర్యంలో శుక్రవారం మిరప, శనగ పంటల సస్యరక్షణపై రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శనగలో వచ్చే ఎండుతెగుళ్ల నివారణ, మిరపను ఆశించి ఆకుముడత, రసంపీల్చే పురుగులు తామర, నల్లి వాటి నివారణ చర్యలపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఓ సీహెచ్ సరిత, వ్యవసాయ సహాయకులు సుప్రియ, జగ్గాపురం, యడ్లపాడు వ్యవసాయ విద్యార్థినులు, పలు గ్రామాల రైతులు హాజరయ్యారు.

పోటాపోటీగా షటిల్ టోర్నమెంట్



నాదెండ్ల: గణపవరం చుండి రంగనాయకులు డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఆడుదాం ఆంధ్రాలో భాగంగా ఇండోర్ అండ్ అవుట్‌డోర్‌లో షటిల్ టోర్నమెంట్ పోటాపోటీగా జరిగాయి. మెన్స్ విభాగంలో 46, ఉమెన్స్ విభాగంలో 43 జట్లు పాల్గొన్నాయి. క్రీడలకు నోడల్ అధికారిగా ఖాదర్‌మస్తాన్ వ్యవహరించారు. మెన్స్ విభాగంలో ప్రథమ స్థానాన్ని చిలకలూరిపేట డైక్‌మెన్ నగర్ సచివాలయం జట్టు ఆకాష్ శ్రీనివాస్, రెండో స్థానంలో చిలకలూరిపేట నారాయణ వీధి సచివాలయం జట్టు హర్ష, సాయి గెలుపొందారు. మహిళా విభాగంలో పండరీపురం సచివాలయం జట్టు చెన్నుపాటి లక్ష్మీ పల్లవి, అనూష జట్టు మొదటి స్థానంలో, తహసీల్దార్ కార్యాలయ సచివాలయం జట్టు రెండో స్థానంలో నిలిచింది. క్రీడలను గణపవరం పంచాయతీ కార్యదర్శి అర్వపల్లి శేఖర్ ప్రారంభించారు. కార్యక్రమంలో పీడీలు శ్రీకాంత్, ఏఎంజీ రాజు, ఇస్మాయిల్, అచ్చేమియా, నాగేంద్రబాబు, మనోహర్, మీనారాజకుమారి, సీహెచ్ రాజు, గురునాథ్, బెంజిమెన్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేసే ప్రాంతాలు

చిలకలూరిపేట: విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతుల దృష్ట్యా శనివారం సరఫరా నిలిపి వేస్తున్నట్లు డీఈఈ ఆర్.అశోక్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు కరెంట్ ఉండదని చెప్పారు. పట్టణంలోని విజయబ్యాంక్ సెంటర్ నుంచి అడ్డరోడ్డు సెంటర్ వరకు, సుబ్బయ్యతోట, టిడ్కో సబ్ స్టేషన్ పరిసర ప్రాంతాలలో సంబంధిత వేళల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

ఈపూరు: విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతుల దృష్ట్యా శనివారం సరఫరా నిలిపివేయనున్నట్లు అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉండదని చెప్పారు. మండలంలోని ఊడిజర్ల, ముప్పాళ్ల, కొచ్చర్ల, ఈపూరు సబ్‌స్టేషన్‌ల పరిధిలోని గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు.

రొంపిచర్ల మండలంలో..

రొంపిచర్ల: విద్యుత్ సబ్‌స్టేషన్ అత్యవసర మరమ్మతుల దృష్ట్యా శనివారం సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ కె.రాంబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కరెంట్ ఉండదని చెప్పారు. మండలంలోని సుబ్బయ్యపాలెం, బుచ్చిబాపన్నపాలెం, రొంపిచర్ల, మర్రిచెట్టుపాలెం, సబ్‌స్టేషన్‌ల పరిధిలోని వినియోగదారులు సహకరించాలని కోరారు. అలాగే శనివారం త్రీఫేస్ కరెంట్ రాత్రి 12 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు సరఫరా ఉంటుందన్నారు.

180 మంది బైండోవర్

యడ్లపాడు: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, వివాదాలు, ఘర్షణలు చోటు చేసుకోకుండా ఆరు గ్రామాల పరిధిలోని 180 మందిపై బైండోవర్ కేసులు పెట్టినట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. యడ్లపాడు, కారుచోల, తిమ్మాపురం, మైదవోలు, ఉప్పరపాలెం, బోయపాలెం, ఉన్నవ గ్రామాల పరిధిలో ఈ బైండోవర్ చేసిన వీరిని యడ్లపాడు తహసీల్దార్ వైవీబీ కుటుంబరావు సమక్షంలో హాజరుపరిచినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నకరికల్లు: ఓ ద్విచక్రవాహనాన్ని మరొక ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని శాంతినగర్ వద్ద గురువారం రాత్రి జరిగింది. వివరాలు . రూపెనగుంట్ల గ్రామానికి చెందిన కంచేటి బ్రహ్మానందం(55) శాంతినగర్ సమీపంలోని పైపుల కంపెనీలో డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. గురువారం రాత్రి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా రూపెనగుంట్ల ఆర్చి వద్ద వేగంగా వస్తున్న మరో ద్విచక్రవాహనం ఢీకొట్టింది. నరసరావుపేటలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ బి.ప్రసాద్ తెలిపారు.

ఎమ్మార్పీఎస్‌కు మద్దతుగా ఉంటా

ఎమ్మెల్యే గోపిరెడ్డి



పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గోపిరెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

నరసరావుపేట: వైఎస్సార్ సీపీలో కీలక పాత్ర పోషిస్తున్న తలారి నానిని మాదిగ పోరాట సమితి పల్నాడు జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకోవటం హర్షణీయమని, నా మద్దతు ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా అధ్యక్షుడిగా తలారి నాని నియమితులయ్యారు. శుక్రవారం గుంటూరురోడ్డులో పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గోపిరెడ్డిని కలసి తలారి మద్దతు కోరారు. స్పందించిన ఎమ్మెల్యే, అతడిని అభినందించారు. ఉద్యమాలలో కీలక పాత్ర పోషిస్తూ జాతి కోసం అహర్నిశలు పనిచేసిన నాని మునుముందు అనేకమైన పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నట్లు వెల్లడించారు. నాని మాట్లాడుతూ మాదిగలకు ఎస్సీ వర్గీకరణ చేసి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని గెలిపించి మళ్లీ సీఎంగా జగన్ చేసే దిశగా పని చేస్తానని ప్రకటించారు. మాదిగ జాతి పెద్దలందరినీ స్వయంగా కలిసి మద్దతు కోరతానని అన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేను సన్మానించారు.

డాక్టర్ అంబేద్కర్ భారీ విగ్రహం ఏర్పాటుపై ప్రచారం

విజయవాడలో 125 అడుగుల భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేస్తూ జగనన్న అభిమాన సంఘ రాష్ట్ర వ్యవస్థాపకుడు కావూరి జయప్రసాద్ చేపట్టిన ప్రచార వాహనం యాత్ర శుక్రవారం నరసరావుపేటకు చేరింది.

ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం ఈదుముడి గ్రామానికి చెందిన జయప్రసాద్ ప్రచార యాత్ర చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గుంటూరు రోడ్డులోని పార్టీ కార్యాలయం వద్ద జయప్రసాద్‌ను అభినందించారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగానే సీఎం జగన్ సుపరిపాలన చేస్తున్నారని తెలిపారు. జయప్రసాద్ మాట్లాడుతూ తాను ఆదో తేదీన ఈ వాహనయాత్ర ప్రారంభించానని, ఆవిష్కరణ మహోత్సవ సమయానికి విజయవాడ స్వరాజ్య మైదానానికి చేరుకుంటానని అన్నారు. మళ్లీ సీఎంగా జగన్ కావాలన్నదే తన ఆశయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు అన్నవరపు కిషోర్, ఎంపీపీ మోరబోయిన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి



పౌష్టికాహారం అందజేస్తున్న మండల ప్రత్యేకాధికారి రవిబాబు

నూజెండ్ల: ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతి ఉద్యోగి పనిచేయాలని మండల ప్రత్యేకాధికారి బోయపాటి రవిబాబు అన్నారు. గ్రామోదయంలో భాగంగా నూజెండ్ల మండలంలోని జంగాలపల్లిలో పారిశుద్ధ్య పనులు, అంగన్‌వాడీ కేంద్రాలు, విలేజ్ క్లీనిక్, జగనన్న కాలనీలోని ఇళ్ల నిర్మాణాలు, సైడ్ కాలువల నిర్మాణాలు, ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌లను శుక్రవారం పరిశీలించారు. అంగన్‌వాడీలో గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం అందజేశారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులతో కలిసి కాఫీ తాగి వారిని సత్కరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ విన్యాసమ్మ పాల్గొన్నారు.

రక్తహీనత నివారణకు జాగ్రత్తలు తీసుకోండి

బొల్లాపల్లి: రక్తహీనత నివారణకు తల్లిదండ్రులు ఆడబిడ్డలపై శ్రద్ధ వహించాలని మండల ప్రత్యేకాధికారి ఎస్.ఓబులునాయుడు తెలిపారు. మండలంలోని గుమ్మనంపాడు, బొల్లాపల్లి గ్రామాల్లో శుక్రవారం గ్రామోదయం నిర్వహించారు. బొల్లాపల్లి ఎస్సీ కాలనీలో మండల ప్రత్యేకాధికారి బృందం బంగారు తల్లి కార్యక్రమంలో భాగంగా హిమోగ్లోబిన్ శాతం సూచించే కార్డును ఇంటింటికి తిరిగి పరిశీలించారు. అనంతరం గ్రామంలోని చెత్త నుంచి సంపద కేంద్రాన్ని సందర్శించి పలు సూచనలు ఇచ్చి క్లాప్ మిత్రలతో సంభాషించి కాఫీ తాగారు. గుమ్మనంపాడులో అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ షేక్ జిలానీబాషా, ఎంఈఓ- 2 కె.పార్వతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు వి.శ్రీదేవి, పద్మజారాణి, జి.శ్రీహరి, వీఆర్వో శ్రీనునాయక్ పాల్గొన్నారు.

రొంపిచర్ల మండలంలో..

రొంపిచర్ల: మండలంలోని విప్పర్ల రెడ్డిపాలెం, రొంపిచర్ల గ్రామాల్లో శుక్రవారం గ్రామోదయ కార్యక్రమం నిర్వహించారు. రొంపిచర్లలో నిర్వహించిన గ్రామోదయ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు, విప్పర్ల రెడ్డిపాలెంలో ఎంపీడీఓ కె.మ్యాథ్యూబాబు పాల్గొన్నారు. గ్రీన్ అంబాసిడర్‌లతో కలసి టీలు తాగారు. గ్రీన్ అంబాసీడర్‌లను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శులు నాగేశ్వరరావు, ఎస్.కోటిరెడ్డి, మాజీ సర్పంచి పడాల చక్రారెడ్డి, కసిరెడ్డి వెంకట కోటిరెడ్డి పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి

ఎంపీపీ రాణి



మాట్లాడుతున్న ఎంపీపీ రాణి, వేదికపై జెడ్పీటీసీ సభ్యుడు మస్తాన్‌రావు

నాదెండ్ల: వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ తలతోటి రాణి కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఎంపీపీ మాట్లాడుతూ, శనివారం నుంచి తుర్లపాడు మేజర్ కాలువ, చిరుమామిళ్ళ మేజర్ కాలువలకు తాగునీటి అవసరాలకు ప్రభుత్వం సాగర్ జలాలు విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆ తర్వాత పెదనందిపాడు మేజర్ కాలువకు రానున్నట్లు చెప్పారు. ఈ నెల 20వ తేదీ వరకూ సాగర్‌కాలువల్లో నీరు విడుదల చేసినందున సమన్వయంతో చెరువులు నింపుకోవాలని సూచించారు. జెడ్పీటీసీ సభ్యుడు కాట్రగడ్డ మస్తాన్‌రావు మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపులు జరుగుతున్నాయని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ షేక్ జాకీర్‌హుస్సేన్, పీహెచ్‌సీ వైద్యురాలు సాయిశ్వేత, ఎంఈఓ ఆంజనేయులు, ఏపీఓ పుష్పరాజు, ఏఓ హరిప్రసాద్, సీడీపీఓ శాంతకుమారి, విద్యుత్ శాఖ ఏఈ ప్రసాద్ పాల్గొన్నారు.

రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి

డీడీఏ శివకుమారి

శావల్యాపురం: రైతులు రసాయన ఎరువులు వినియోగాన్ని పూర్తి స్థాయిలో తగ్గించాలని జిల్లా వనరుల కేంద్రం డీడీఏ మద్దినేని శివకుమారి సూచించారు. మండలంలోని కనమర్లపూడిలో కంది పంట పొలాలను శుక్రవారం పరిశీలించారు. రైతు భరోసా కేంద్రంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ఆత్మ వ్యవసాయ శాఖ అధికారుల సారథ్యంలో రైతులకు పంటల సాగు విధివిధానాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రసాయనిక ఎరువులు పొలాల్లో అత్యధికంగా వినియోగించటం వలన భూమిలో ఉండే పోషకాల శాతం తగ్గిపోయి మొక్కలు ఏదుగుదల లేక దిగుబడులు కూడా తగ్గుతాయన్నారు. రైతులు అధికంగా సేంద్రియ ఎరువులను వాడకం వలన భూమిలో అన్నీ పోషకాలు సంవృద్ధిగా ఉంటాయని ఆశించిన స్థాయిలో దిగుబడులు వస్తాయని, దానికి తోడు పండించే పంటలన్నీ నాణ్యతగా ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో డీఆర్‌సీ ఏడీఏ బీవీ శివకుమారి, విశ్రాంతి ఏడీఏ దివి ప్రసాదరావు, ఏఓ పి.ప్రవీణ్, వీఏఏలు స్రవంతి, వెంకయమ్మ పాల్గొన్నారు.

పంచాయతీ- మండల అభివృద్ధి ప్రణాళికపై రెండు రోజుల శిక్షణ

ఈపూరు: గ్రామ పంచాయతీ- మండల అభివృద్ధి ప్రణాళికపై ఈ నెల 17,18 తేదీల్లో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రంగనాయకులు శుక్రవారం తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించనున్న శిక్షణకు ప్రజాప్రతినిధులకు, అధికారులు హాజరు కావాలని కోరారు. జిల్లా ప్రజాపరిషత్ ఆదేశాల మేరకు మండలంలోని 18 గ్రామపంచాయతీలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.